35 సంవత్సరముల అనుభవం.
తండా

JUPITER
ROLLING SHUTTERS
జూపిటర్ రోలింగ్ షటర్స్
హైద్రాబాద్ -(ఆంధ్ర)
(NSA)

పెండ్లి కన్న ముందు

పెండ్లి తరువాత నైనా సీక్రెట్టి కారణము వల్ల నైనా స్త్రీపురుష సంబంధములైన గుప్తరోగములు కష్టనష్టములు కలిగి సంతత్వరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT. REGD.) గారిని సంప్రదించిన కొత్త యౌవనమును పుష్టిని పొందగలరు. సీక్రెట్టి సంతోషము అవసరములేదు. ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగానుంచబడును. సంప్రదించు వేళలు ఉదయం గం. 9 నుండి రాత్రి 9.
మెనేజర్
తుల్జీప్ మెడికల్ హాల్
మొఘలాంజాహీ రోడ్
మోజంజాహీమార్కెట్ వద్ద,
హైదరాబాద్
స్థాపించి : 1947
ఫోన్ : 52287

1920-1967
47 వత్సరములుగ
ప్రసిద్ధిచెందినది
కృష్ణవేణి
ఇంకు
తెలంగాణకు ఏజంట్స్
శికింద్రాబాద్ ట్రేడింగ్ కో,
3-4-111, నాకా బజార్
శికింద్రాబాద్ (ఎ.పి)

నూతన యౌవనము
పొందుటకై
ప్రసిద్ధులైన
హకీంషాజీ

గారిని నేడే సంప్రదించండి:
వారు నపుంసకత్వమును బోగొట్టుటకై, దాంపత్య జలదోషత మున్నగు రోగములకొరకు చికిత్స అతిరహస్యము మరియు నమ్మకముగా చేయుదురు.
ఇతర భయంకరమైన రోగములు కౌషధముల చేత లేక ఔషధములను వాడకుండానే చేవి యొక్క ప్రత్యేక నరములో రంధ్రము జేసి నల్ల దారమును కుట్టి చేయుదురు.
సమయం:- ఉ॥ 9-00 నుండి
సా॥ 9-00 వరకు.
ఏ దినము సెలవు లేదు.
దవాఖాన జీవన్ సుధార్
అండ్ ఫార్మసీ
జ్యాములన్ క్వార్టర్స్ (మొఘలంజాహీ మార్కెట్ పైభాగం)
హైదరాబాద్ -1 ఫోన్:-44975

అభాగ్యుడు

'సార్'!

సమాధానం రాలేదు.

పైన సీలింగ్ ఫ్యాన్ గిరగిర తిరుగుతోంది. ఫ్యాన్ గాలికి ఎగురుతూ వున్న కాగితాల చప్పుడు తప్ప, ఆ ఆఫీసు నిశ్శబ్దంగా ఉంది. రివాల్వింగ్ చేర్ లో, టేబిల్ పుల్ మాటులో కూర్చున్న ఆ ఫీసర్ మధుమూర్తి, ఆ దినమే డిస్పాచ్ చేయవలసిన ఫైళ్లను చూస్తూ సంతకాలు చేస్తున్నాడు. ముందు అల్సిన్ మెటల్ టేబిల్ పక్కన అల్మారాలు. వాటినిండా ఫైళ్లే ఫైళ్లు వున్నాయి. అలిసి వున్న అతని ముఖంపై, ఆతురత కనబడుతోంది అయినా, ఆ ముఖంలో వున్న ఒక విధమైన కళ, మనుష్యుల్ని యిట్టే ఆకర్షిస్తోంది. ఆ ప్రసన్నగాంభీర్య ముఖంలో ఎన్నెన్నో అనుభవాలు గూడుకట్టుకొని నట్లు, కనిపిస్తూ వుంది.

"సార్"! తిరిగి, కొద్దిగా గొంతెత్తి పిలిచాడు మోహన్.

మధుమూర్తి తలెత్తి చూశాడు.

ఎదుట బక్కపలుచగా, సిక్కుపోయిన మొహం, పెరిగిన గడ్డం రేగిపోయిన జుత్తులో పైజామా, లాల్చీలో వున్న మోహన్ అగుపించాడు. ప్రసంగంలో వున్న దైన్యమూ, అతని ముఖంలోనే దోగాడుతున్నట్లు అనిపిస్తుంది చూసేవారికి.

"ఏం కావాలి?" అధికార స్వరంతో అడిగాడు మధుమూర్తి.

"సార్! నేను బిడ్డ్యే ప్యాసయ్యానండి, మీ ఆఫీసులో ఖాళీలున్నాయని తెలిసి....."

"ప్రస్తుతం మా ఆఫీసులో ఖాళీల్లేవు. అవసరం వున్నపుడు మేమే అపాయింట్ చేస్తాంలే!", మధ్యలోనే విసుగుదలతో అని. మధుమూర్తి తిరిగి ఫైళ్ళను చూడడం మొదలెట్టాడు.

"చాలా బీదవాడినండి, ఎన్నో చోట్ల అప్లై చేశాను. కాని, ఎక్కడా దొరకలేదు. రెండు రోజుల్నించి అన్నం మొహం చూళ్లేదు, ఇంటివద్ద రోగిష్టి తల్లి గంపెడాశతో, కళ్ళల్లో కాగడాలు పట్టుకొని ఎదురుచూస్తూ వుంటుందండి. మీరైనా కనికరించారంటే మీ ఋణం మరచి పోలేనండి," అంటూ దైన్యంగా ప్రార్థించాడు, మోహన్. "చాల్లే య్యా నీ సోద! ఖాళీల్లేవని చెప్పేది నీక్కాదు? అవసరం వుంటే మేమే పిలుస్తాంలే వెళ్ళు... వెళ్ళు", అంటూ, కసిరాడు. మధుమూర్తి.

మోహన్ కళ్లెంట జలజల నీళ్ళు కారాయి. నిరాశ, నిస్పృహ లతో, అతని హృదయం కృంగిపోయింది. దీనంగా వున్న అతని చూపులు, కఠిన శిలలను సైతం కరిగించేవిగా ఉన్నాయి. ఇక అక్కడ నిలువలేక, భారంగా అడుగులేస్తూ వెనక్కి తిరిగాడు. అతని దైన్యస్థితిని చూసి మధుమూర్తి, కొంచెం చలించాడు. మెదడులో ఆలోచనల వెనుతుఫానులు చెలరేగాయి. ఉధృతంగా ప్రవహిస్తూ వున్న నది. ఒడ్డులను కూలద్రోసుకుంటూ ప్రవహించినట్లు, గత స్మృతులు అతని మనస్సుకు ఒరిపిడి పెట్టాయి.

* * *

"ఏయ్! ఇవాళే నా నాలుగుడబ్బులు పడేస్తావా లేదా? నీ అంతు తేలుస్తా" అంటూ, తప్పుతాగి తూలుతూ వచ్చాడు, వేంకన్న. నోటినుండి వెలువడిన నాటు సారాయి వాసన, గుడిసె అంతటా గుప్పుమన్నది. పదేళ్ళ మధు, చదువుకుంటున్న వాడల్లా లేచి, గడగడ వణుక్కుంటూ, గుడిసె మూల కొదిగాడు. పొయ్యిమీదున్న అన్నం కలియబెడుతున్న సీతమ్మ, తిరిగి చూసింది. భర్త నోటినుండి వెలువడిన వాసనకు అలవాటు పడినదైనా, కొద్దిగా తల తిరిగినట్టయింది. సీతమ్మకు.

"నన్ను చంపినా నాదగ్గిర మాత్రం చిల్లిగవ్వ లేదు", అంటూ, నిర్లక్ష్యంగానే జవాబిచ్చింది, సీతమ్మ.

"ఏయ్! నీదగ్గిర డబ్బులేదూ ...? ఎప్పుడట్లా. నీవుఅడగ్గానే డబ్బులిచ్చింది. రెండు. మూడు ఎంటిమీద పడితేనేగాని. పంచిలోని డబ్బులు చేతిలో రాలవు" అంటూ, మూలనున్న కర్రదుతిని దబదబా బాదడం మొదలెట్టాడు, వెంకన్న. సీతమ్మ బాధగా పడుతోంది మధు, ఆ దృశ్యాన్ని చూడలేక పడుప్పొదుటెట్టాడు, వెంకన్న కసిగాబాది. మోటు కూతలు కూసుకుంటూ బయటకు పోయాడు. సీతమ్మ స్పృహ తప్పి క్రింద పడిపోయింది. మధు, తల్లిపై బడి ఏడ్చి ఏడ్చి, అట్లాగే పడుతున్నాడు. కొంత సేపటికి సీతమ్మ స్పృహనుండి కోల్కొని లేచింది. మీదనున్న మధును, క్రింద పడుకోబెట్టి, పోయి మీద మాడిన అన్నందింపి, మధుకు లేపింది. తనతల్లి మామూలుగా పండడం చూసి మధుకి ఆశ్చర్యం వేసింది. అయినా. యిని నిర్వంధ జరిగే చర్యలోగాబట్టి; తమను ఈరడించే వారు లేక, మధు గూడా తొందర్లోనే మరచి, తినసుకున్నాడు సీతమ్మ భోజనేయకుండగనే, దిగులుతో పడుకొంది.

రాత్రంతా ఏడ్చి, యేడ్చి పడుకోవడం చేత, సూర్యోదయానికిగాని లేవలేదు సీతమ్మ. అంతలోనే ప్రక్కింటి లక్ష్మి వచ్చింది. మధు గూడా అప్పుడే లేచాడు. సీతమ్మ! మీ ఆయన ఎవర్నో ఖూనీచేశాట్ట; పోలిసోండ్లు పట్టుకుపోయి జైల్లో పెట్టారట" అంటూ లక్ష్మి.

సీతమ్మ తలతిరిగినట్టయింది. గోడకు చేరగిలబడి ఏడుస్తోంది. లక్ష్మి ఊరడించడానికి ప్రయత్నిస్తోంది. మధు బాగా ఏడ్చుతూ వుండడం చూసి, లక్ష్మి తన పిల్లవాడ్ని పిలిచి, వీడ్ని ఎత్తుకుని పోయి, ఆడుకోపెట్టు అని పంపింది. తల్లి ఆజ్ఞ మీరలేక, వాడు మధుని ఎత్తుకుని పోయి, ఆడుకోపెట్టాడు. మధు, తల్లి ఏడ్చుతూ వుండడం చూసి, తనకు ఏడుపు వచ్చింది. ఇద్దరూ ఏడ్చుకుంటూ వుండగా, సీతమ్మ ఏడ్చుకుంటూ వుండగా, సీతమ్మ ఏడ్చుకుంటూ వుండగా, సీతమ్మ